క్లుప్తంగా

విద్యుత్ ఉపకేంద్రం పనులు వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)



విద్యుత్ ఉపకేంద్రం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)

మంగళగిరి: నగరంలోని రాజీవ్ గృహ కల్ప కాలనీ వద్ద నిర్మిస్తున్న 32 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) అధికారులకు సూచించారు. రూ.7కోట్లతో నిర్మాణం జరుగుతున్న అధునాతన ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఈఈ విజయ్‌కుమార్, డీఈఈ అక్కల సత్యనారాయణ, ఏఈ చిరంజీవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటోలో ఇరుక్కుపోయిన ఇరువురు వ్యక్తులు

మంగళగిరి: నగర పరిధి చినకాకాని ఎన్నారై జంక్షన్ వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలు.. పెదకూరపాడు నుంచి మిర్చి లోడుతో విజయవాడ బయలుదేరిన ఆటో ఎన్నారై వై జంక్షన్ వద్దకు వచ్చే క్రమంలో అదుపుతప్పి ఎదురుగా ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. దీంతో ఆటో ముందు భాగం నుజ్జు నుజ్జు కాగా ఆటో డ్రైవర్ గోపితో పాటు మరో వ్యక్తి క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. గమనించిన స్థానికులు ఆటోలో ఇరుక్కుపోయిన వారిని బయటకు తీసి చికిత్స నిమిత్తం ఎన్నారై ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని ప్రమాద వివరాలను సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

మంగళగిరి: నగర పరిధిలోని రత్నాల చెరువులో భట్టు రమణ అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతూ పేదరికం కారణంగా ఇబ్బందులు పడుతోంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేయగా బుధవారం పార్టీ నాయకులు మల్లవరపు సుధారాణి, బియ్యపు శ్రీను, నక్కా నాగరాజు అందజేశారు.

పేరుకల పూడిలో...

దుగ్గిరాల మండలం పేరుకలపూడి గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధురాలు అద్దంకి శాంతమ్మ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందింది. కుటుంబ సభ్యులకు రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీ నాయకులు దానబోయిన వెంకటేశ్వరరావు, సర్పంచి గంపల గంగాధర్, నూతపాటి కేశవరావు, నల్లగొర్ల నాగేశ్వరరావు, ఆళ్ల మహేష్ చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

మహిళ మార్టుపై అసత్య ప్రచారం

ఫిరంగిపురం: మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన చేయూత మహిళమార్టు విషయంలో అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని ఏపీఎం సుజాత అన్నారు. మండల కేంద్రంలోని మండల సమాఖ్య సమావేశం బుధవారం నిర్వహించారు. సుజాత మాట్లాడుతూ చేయూత మహిళ మార్టులో సరుకులు కొనుగోలు చేసి రశీదు చూపిస్తేనే మూడో విడత ఆసరా నగదు వేస్తారని వస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. ఈనెల మూడో తేదీ నుంచి సంఘ తీర్మానం రాయించుకొని మీ సంఘం ఖాతా నుంచి వ్యక్తిగత ఖాతాలకు జమ చేస్తున్నట్లు తెలిపారు.

నేడు బాబూ జగ్జీవనన్‌రామ్ విగ్రహావిష్కరణ

తెనాలిఅర్బన్: భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని గురువారం తెనాలిలో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. చెంచుపేట ఇందిరానగర్ కాలనీలో సాయంత్రం నాలుగు గంటలకు జరిగే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు, రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ, ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రపండు కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొంటారని చెప్పారు.

పాఠశాలలకు 2,740 గ్లాసులు

కొల్లిపర: జగనన్న గోరుముద్దలో భాగంలో విద్యార్థులకు రాగి జావ అందించేందుకు ప్రభుత్వం పాఠశాలలకు బుధవారం 2,740 స్టీల్ గ్లాసులు పంపించిందని, వాటిని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశామని ఎంఐఎస్ కో ఆర్డినేటర్ ఎస్.రమేష్ తెలిపారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ వి.ఉషారాణి, అకౌంటెంట్ కె.నాగమల్లేశ్వరి, సీఆర్‌పి వి.మురళి పాల్గొన్నారు.

రూ. 4.42 కోట్లతో శ్మశానాల అభివృద్ధి

ఎమ్మెల్యే ఆర్కే చొరవ



ఆత్మకూరు శ్మశాన వాటికలో మెరక పనులు దృశ్యం

మంగళగిరి: అవి శ్మశానాలు. కానీ ఎవరూ పట్టించుకోని పవిత్ర స్థలాలు. మనిషి మరణానంతరం చివరిగా భూమిలో కలిసిపోయే ప్రదేశాలు. నగరంలో గత కొన్ని దశాబ్దాలుగా ముళ్ల పొదలు, కంపచెట్లుతో చిట్టడవులుగా దర్శనమిచ్చి మృతదేహాన్ని లోపలకు తీసుకువెళ్లాలంటే భయపడిన శ్మశానాలు నేడు కొత్తరూపం దాల్చుకుంటున్నాయి. నగరంలో దశాబ్దాలుగా శ్మశాన వాటికలను ఎవరూ పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి నోచుకోలేదు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) నగరంలోని శ్మశాన వాటికల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటి అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు.

నిధులు ఇలా..

నగరంలో 29 శ్మశాన వాటికలు ఉండగా రూ.4.42 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.2.21 కోట్లతో 20 శ్మశాన వాటికల్లో అభివృద్ధి పనులు పూర్తి కాగా రూ.73.36 లక్షలతో రెండు శ్మశాన వాటికల్లో పనులు కొనసాగుతున్నాయి. రూ.96.74 లక్షలతో మరో ఐదు పనులు ప్రారంభం కాగా రూ.50.30 లక్షలతో రెండు శ్మశాన వాటికల్లో అభివృద్ధి పనులు టెండరు దశలో ఉన్నాయి. రూ.43.50 లక్షలతో 13వ వార్డులో ముస్లిం ఖబర్‌స్థాన్‌ను, రూ.47.50 లక్షలతో 17వ వార్డులోని ముస్లిం ఖబర్‌స్థాన్, రూ.18లక్షలతో బాపనయ్య నగర్‌లోని హిందూ క్రిస్టియన్ శ్మశాన వాటిక, రూ.7లక్షలతో నూతక్కి శ్మశాన వాటిక, రూ.2లక్షలతో పెదవడ్లపూడిలోని విశ్వ బ్రాహ్మణ శ్మశాన వాటిక, రూ.40లక్షలతో పెదవడ్లపూడిలోని ముస్లిం ఖబర్ స్థాన్, రూ.26.50 లక్షలతో పెనుమాక ముస్లిం ఖబర్ స్థాన్, రూ.11లక్షలతో ఉండవల్లి హిందూ శ్మశాన వాటిక, రూ.9.50 లక్షలతో వడ్డేశ్వరం హిందూ శ్మశాన వాటిక, రూ.10.50 లక్షలతో ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటిక, రూ.32.50 లక్షలతో యర్రబాలెం హిందూ శ్మశాన వాటిక, రూ.20లక్షలతో ముస్లిం ఖబర్ స్థాన్, రూ.18లక్షలతో ఆత్మకూరు హిందూ స్మశాన వాటిక, రూ.31లక్షలతో వీవర్స్ శ్మశాన వాటిక, రూ.26లక్షలతో పాత మంగళగిరి హిందూ, క్రిస్టియన్ స్మశాన వాటిక, రూ.4లక్షలతో నిడమర్రు ముస్లిం ఖబర్ స్థాన్, రూ.50 లక్షలతో నవులూరు క్రిస్టియన్ శ్మశాన వాటిక, రూ.32లక్షలతో నూతక్కి ఎస్సీ శ్మశాన వాటికలను అభివృద్ధి చేశారు. శ్మశాన వాటికల్లో జంగిల్ క్లియరెన్స్‌తో పాటు గ్రావెల్ తో మెరక, విద్యుత్ వెలుగులు, నీటి సౌకర్యంతో పాటు పలు మౌలిక వసతులు కల్పిస్తున్నారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా స్మశాన వాటికలను అభివృద్ధి పర్చడంతో నగర వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పొన్నెకల్లు రోడ్డు అభివృద్ధికి నిధులు

- వైఎస్సార్ సీపీ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్
- పొన్నెకల్లులో గడప గడపకు మన ప్రభుత్వం



పొన్నెకల్లులో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న కత్తెర సురేష్ కుమార్

పొన్నెకల్లు(తాడికొండ): రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇస్తోందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ చెప్పారు. పొన్నెకల్లులో గడప గడపకు మన ప్రభుత్వం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పొన్నెకల్లు-అడ్డరోడ్డు వెళ్లే రహదారిని రెండు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయాలని లేకుంటే ప్రమాదాలకు అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన సురేష్‌కుమార్ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ దేశంలో పేదవాడి సంక్షేమానికి చిరునామాగా మారిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని కొనియాడారు. ప్రతిపక్షం టిడ్కో ఇళ్ల విషయంలో దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు గుడిమెట్ల జ్యోతి, సర్పంచి నూకతోటి మేరిమ్మ, పార్టీ గ్రామ అధ్యక్షుడు పప్పుల సీతారామిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ దాసరి రాజు, మాజీ ఎంపీపీ కొమ్మినేని రామచంద్రరావు, రాష్ట్ర కార్యదర్శి బొర్రా వెంకటేశ్వరరెడ్డి, యార్డు మాజీ చైర్మన్ అవుతు శ్రీనివాసరెడ్డి, నిడుముక్కల సర్పంచి మాదాసు రత్నకుమారి, నాయకులు తాళ్ల శివనాగరాజు యాదవ్, నూకతోటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఎస్సీ కాలనీలో పర్యటించిన కత్తెర సురేష్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు అండగా నిలిచి వారికి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన రాయపూడి శ్రీనివాస్ ప్రమాదంలో కాలు విరిగి మంచానికే పరిమితం కావడంతో కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం సంకూరు నరేష్ అనే యువకుడు లివర్ సమస్యతో బాధపడుతున్నాడని తెలుసుకొని ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

'జగనన్నే మా భవిష్యత్'కు అపూర్వ ఆదరణ

పార్టీ పరిశీలకులు నిమ్మకాయల రాజ నారాయణ



రత్నాలచెరువులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న నిమ్మకాయల రాజనారాయణ



యర్రబాలెంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి


మంగళగిరి: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి నియోజవర్గంలో అపూర్వ ఆదరణ లభిస్తుందని నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నిమ్మకాయల రాజ నారాయణ అన్నారు. బుధవారం ఆయన నగరంలోని రత్నాలచెరువు, బాబూజీనగర్, టిడ్కో గృహ సముదాయంలో ఇంటింటికీ తిరిగి పార్టీ సంక్షేమ పథకాలను వివరించి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు మల్లవరపు సుధారాణి, ఎండీ ఫిరోజ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కాజ, ఆత్మకూరు, యర్రబాలెం, నిడమర్రు, బాపనయ్యనగర్‌తో పాటు ఆయా గ్రామాలు, నగరంలోని పలు వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం కొనసాగింది. యర్రబాలెంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పాల్గొని ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించి జగనన్నకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దానబోయిన నాగయ్య, మేరిగ నాగేశ్వరరావు, షేక్ గౌస్, పఠాన్ భాషా, గాలి జాన్, తదితరులు పాల్గొన్నారు. 19వ వార్డులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ పారేపల్లి విజయలక్ష్మి నాయకులు పాల్గొని ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించి సర్వే నిర్వహించారు. ఆత్మకూరులో పార్టీ నాయకులు బొమ్ము సాంబిరెడ్డి, తిరుమలశెట్టి రవి, గాలి సాంబయ్య, చిట్యాల శ్రీను, కృష్ణారెడ్డి పాల్గొని ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించి సర్వే నిర్వహించారు. నిడమర్రులో పార్టీ నాయకులు కొల్లి శేషిరెడ్డి, శివన్నారాయణ నిర్వహించారు. బాపనయ్యనగర్‌లో సాలి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించగా షేక్ అహ్మద్ బేగ్ అనే వృద్ధుడు పార్టీ ఫోన్ నెంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వగా వెంటనే ఫోన్ రావడంతో మాట్లాడి సంతోషం వ్యక్తం చేశాడు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కురగంటి ఆదాం, కురగంటి రాజేష్, నిర్మల కుమారి, షేక్ ఆషా, లక్ష్మి పాల్గొన్నారు. నగరంలోని తాడేపల్లి, కుంచనపల్లి, విప్పటం, వడ్డేశ్వరం, చిర్రావూరు, పెనుమాక, ఉండవల్లి, మెల్లెంపూడిలతో పాటు దుగ్గిరాల మండలంలోని పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కుంచనపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కత్తిక రాఘవరావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, స్థానిక నాయకులు మిరియాల రాంబాబు, అమరా నాగయ్య పాల్గొన్నారు.

మేడికొండూరులో..

మేడికొండూరు: జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మేడికొండూరు మండలంలో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథి జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్ధయ్య హాజరయ్యారు. ఇంటింటికి వెళ్లి పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ షేక్ అబ్బాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోటా బాజి, నాయకులు బుర్రా సుబ్బారెడ్డి, జయరావు, చంటి, బాజి, ఆరీఫ్, పాములపాటి శ్రీలక్ష్మి రాజేంద్రప్రసాద్, ఉడతా ప్రభాకర్ పాల్గొన్నారు.

మోదీని గద్దె దించేందుకు 21 పార్టీలు ఏకం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



మాట్లాడుతున్న రామకృష్ణ

తెనాలి: కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించటానికి దేశంలోని 21 పార్టీలు ఏకమవుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు. కేంద్రప్రభుత్వం దుష్టచర్యలను వామపక్షాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) సంయుక్త ఆధ్వర్యంలో తెనాలిలో జరుగుతున్న రచయితలు, కళాకారుల మూడురోజుల శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. చివరిరోజు కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావుతో కలిసి రామకృష్ణ పాల్గొన్నారు. కళాకారుల కళాప్రదర్శనలను తిలకించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనను దుయ్యబట్టారు. 'ఇప్టా' జాతీయ కార్యదర్శి గని పాల్గొన్నారు.

సెల్ టవర్ ఎక్కిన డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లు

మంగళగిరి: తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని 1998 క్వాలిఫైడ్ టీచర్లు ఇద్దరు సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. కడపకు చెందిన రాజు, నెల్లూరుకు చెందిన శ్రీనివాస్ బుధవారం నగర పరిధిలోని ఎన్నారై జంక్షన్‌లోని సెల్ టవర్‌ను ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లు 5,887 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ఈనెల 7వ తేదీన కౌన్సెలింగ్ తేదీల్లో 4072 మందికే ఉద్యోగాలు కల్పించారని ఆరోపించారు. దీంతో 1800 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు కోల్పోయిన పరిస్థితి నెలకొందన్నారు. ఉదయం 11 గంటల సమయంలో సెల్ టవర్ ఎక్కిన రాజు, శ్రీనివాస్‌లు సాయంత్రం 6 గంటలకు అధికారులు ఇచ్చిన హామీ మేరకు కిందికి దిగారు. వారితో తహసీల్దార్ జీవీ రామ్ ప్రసాద్, నార్త్ జోన్ డీఎస్పీ జె.రాంబాబు, ఎంఈఓ సత్యనారాయణ, పట్టణ సీఐ అంకమ్మరావు, పెదకాకాని సీఐ సురేష్‌బాబు చర్చించారు.

డెప్యూటీ తహసీల్దార్ కుమార్తెకు ఉద్యోగం



తెనాలిరూరల్: విధి నిర్వహణలో ఉండగా తీవ్ర అస్వస్థతకు గురై విధులకు హాజరుకాలేని స్థితిలో ఉన్న రెవెన్యూ శాఖ అధికారి కుమార్తెకు ఉద్యోగాన్ని ఇస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తెనాలి డివిజన్ డెప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న సమయంలో బాలాజీసింగ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పరీక్షించిన వైద్యులు బ్రెయిన్ పెరాలసిస్ అని చెప్పారు. విధులకు హాజరుకాలేని స్థితిలో ఉన్న బాలాజీసింగ్ పరిస్థితిని రెవెన్యూ ఉద్యోగుల జిల్లా సంక్షేమ సంఘ సభ్యులు, మెడికల్ ఇన్వాలిడేషన్ బోర్డ్, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్‌వో, తెనాలి సబ్ కలెక్టర్, తహసీల్దార్ గుర్తించారు. బాలాజీసింగ్ కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వచ్చనే నిర్ణయానికి వచ్చి, ఆ మేరకు బాధితుడి రెండో కుమార్తె అనూహ్యకు రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను ఆమెకు తహసీల్దార్ కె. రవిబాబు బుధవారం అందజేశారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

తెనాలిఅర్బన్: రజక వలంటీర్ సర్వీస్ సొసైటీ తెనాలి ఆధ్వర్యంలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాస్తున్న పేద రజక విద్యార్థులకు త్వరలో ఉపకార వేతనాలు, డ్రస్ మెటీరియల్స్, స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేయనున్నట్లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోతర్లంక ప్రసాద్, పేటేటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ పేరు, తండ్రిపేరు, పాఠశాల పేరు, సెల్‌నెంబరు, హాల్‌టికెట్ నంబర్లను తమకు తెలియజేయాలని కోరారు. తమకు వివరాలు అందజేసిన వారికి వీటిని పంపిణీ చేస్తామని చెప్పారు. పేద రజక విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం



దేవకుమార్ కుమారుడికి నగదు అందజేస్తున్న డీఎస్పీ స్రవంతిరాయ్, సీఐ చంద్రశేఖర్

తెనాలిరూరల్: పట్టణంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి పోలీసులు ఆర్థిక సాయం చేశారు. సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన గొట్టిముక్కల దేవకుమార్(48) తెనాలిలో కుటుంబంతో కలిసి ఉంటూ హోంగార్డుగా ట్రాఫిక్ విభాగంలో పని చేస్తున్నాడు. గత నెల 27న గుండెపోటు రావడంతో దేవకుమార్‌ను కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు తెలిపారు.ఈ నేపథ్యంలో తెనాలి వన్‌టౌన్ సర్కిల్ సీఐ కె.చంద్రశేఖర్, సిబ్బంది దేవకుమార్ కుటుంబం కోసం రూ. 64 వేలు సమకూర్చారు. నగదును డీఎస్పీ స్రవంతిరాయ్ చేతుల మీదుగా దేవకుమార్ కుమారుడికి బుధవారం అందజేశారు.

ఘనంగా ఎమ్మెల్యే ఆర్కే జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో కేకు కట్ చేస్తున్న ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

మంగళగిరి: ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయం, శివాలయాల్లో ఎమ్మెల్యే ఆర్కే పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని ఆటోనగర్‌లోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి కేకు కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సంకె సునీత, రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ పారేపల్లి విజయలక్ష్మి, మాజీ కౌన్సిలర్ కలకోటి స్వరూపరాణి నాయకులు మన్నెం నాగేశ్వరరావు, కుంచాల కృష్ణ కిషోర్, లేళ్ల సురేష్, పారేపల్లి మహేష్, జూట్రు ఏడుకొండలు, తాడిబోయిన సురేష్ పాల్గొన్నారు.

తాడేపల్లిలో...

తాడేపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్కే పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి చిన్నారులతో కేకు కట్ చేయించి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆర్కేకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, ఎస్సీ, ఎస్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, మేకా వెంకట్రామిరెడ్డి, మేడా పండు, నాయకులు బత్తుల దాసు, చిలుకోటి శ్రీనివాస మధు, శ్రీను, కొండా ఉదయ్‌రాజు, జోషి, రవి, ప్రభాకర్, తిరుపతమ్మ పాల్గొన్నారు.

దుగ్గిరాలలో...

దుగ్గిరాలలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు(డీవీఆర్) ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కూచిపూడి సురేష్, షేక్ జానీ బాషా, మత్తే ఆనంద్, జమ్ముల లోకేష్, ఆళ్ల మహేష్, నూతక్కి కోటేశ్వరరావు, షేక్ నాగూర్, వెంకటేశ్వరరావు, ఎండీ బాజీ పాల్గొన్నారు.

నవులూరు చిల్డ్రన్స్ హోమ్‌లో...

నగర పరిధిలోని నవులూరు చిల్డ్రన్స్ హోమ్‌లో ఎమ్మెల్యే ఆర్కే పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అనాథ బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్తపల్లి మోహనరావు, ఈపూరి ఆదాం, థామస్, రాంబాబు, దాసు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



డీటీ కల్యాణికి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘ నేతలు

మంగళగిరి: నియోజకవర్గ పరిధిలోని దుగ్గిరాలలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు సంఘ నాయకులు కోరారు. బుధవారం దుగ్గిరాలలోని తహసీల్దార్ కార్యాలయంలో డెప్యూటీ తహసీల్దార్ కల్యాణికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో 3,200 ఎకరాల్లో జొన్న, 12,400 ఎకరాల్లో మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారని, పంటలు చేతికి రాకముందు రూ.2,200 ఉన్న క్వింటాల్ మొక్కజొన్న రూ.1,800లకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. రూ. 2900 ఉన్న జొన్న పంట రూ.2300లకు పడిపోయిందని, వెంటనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వై.బ్రహ్మేశ్వరరావు, జెట్టి బాలరాజు, వి.సాంబశివరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ జ్ఞాపకార్థం బెంచీలు వితరణ



తుళ్లూరు షిరిడి సాయి ఆలయంలో బెంచీలు అందజేస్తున్న విశ్రాంత చీఫ్ ఇంజనీర్ రామారావు

తాడికొండ: దిగంవత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డిపై అభిమానంతో విశ్రాంత చీఫ్ ఇంజనీర్ 31 బెంచీలను వివిధ ఆలయాలు, పార్కులు, ముఖ్య కూడళ్లలో అందజేశారు. తొలి నుంచి దిగంవత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిపై అభిమానంగా ఉండే తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామానికి చెందిన కొమ్మినేని రామారావు వైఎస్సార్ పేరుతో గతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఏడాది కూడా ఎప్పటి లాగానే దిగంవత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జ్ఞాకార్థం అని బెంచీలపై ముద్రించి తుళ్లూరు మండలంలోని ఆలయాలు ప్రధాన కూడళ్ళతో పాటు తాడికొండలో కూడా బెంచీలను అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు.

పోషకాహారంతోనే చక్కటి ఆరోగ్యం



గ్లాసుల పంపిణీలో ఎంఈఓ లక్ష్మీనారాయణ

తెనాలి: పౌష్టికాహారంతోనే చక్కటి ఆరోగ్యం, విద్యాభ్యాసం సాధ్యమని తెనాలి మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం.లక్ష్మీనారాయణ చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాలల విద్యార్థులకు రాగి జావ తాగేందుకు అవసరమైన గ్లాసుల పంపిణీని బుధవారం పట్టణ తాలూకా హైస్కూలులో ఎంఈఓ లక్ష్మీనారాయణ ప్రారంభించారు. తెనాలి రూరల్ మండలం, పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాగి జావ తాగేందుకు మొత్తం 12,800 గ్లాసులు వచ్చాయని తెలిపారు. వీటన్నిటినీ పాఠశాలలవారీగా ఆయా ప్రధానోపాధ్యాయులకు అందించినట్టు తెలిపారు. జగనన్న గోరుముద్దలో భాగంగా గుడ్డు, చిక్కి సహా రాగి జావను వారానికి మూడురోజులు అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా జావను తాగుతున్నట్టు చెప్పారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా దాతలు ఎవరైనా ముందుకొచ్చి చల్లని మజ్జిగ కూడా పంపిణీ చేయొచ్చని సూచించారు. ఆసక్తి గల దాతలు పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని చెప్పారు. పదోతరగతి పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షల జరుగుతున్నాయని తెలిపారు. రానున్న విద్యాసంవత్సరానికి జగనన్న విద్యాకానుక కిట్లను పాఠశాలలకే పంపుతామని చెబుతూ ఇప్పటికే స్టాక్ పాయింట్‌ను గుర్తించి, అధికారులతో కలిసి పరిశీలించామని చెప్పారు. జగనన్న విద్యాకానుక, గోరుముద్ద, అమ్మ ఒడి, ట్యాబ్స్ పంపిణీ వంటి సౌకర్యాల కల్పనపై విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తంచేస్తున్నారని తెలిపారు. రానున్న ఏడాదిలో ప్రభుత్వ పాఠశాలల్లో మరింత అధికంగా విద్యార్థుల చేరికలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు చేయూత



పంపిణీ చేసిన గొడుగుతో శివశంకర్, కుమార్ తదితరులు

తెనాలిఅర్బన్: సత్యం, శివం, సుందరం సామాజిక సేవా కేంద్రం వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ ఆధ్వర్యంలో శివాజీ చౌక్‌లో రోడ్డుపై చెప్పులు కుట్టుకునే ఏసురత్నంకు రూ.2,500 విలువ చేసే గొడుగును బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నటరాజ్ జ్యూయలరీస్ అధినేత కొత్త మాసు కుమార్, సంస్థ సభ్యులు మాలేపాటి హేమ కుమార్, పేటేటి రవి కుమార్, ముద్దాభక్తుని రమణయ్య, చుక్కా భానుప్రసాద్, అడపా సంపత్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

- నాజరుపేటకు చెందిన నిరుపేద బ్రహ్మణుడు వావిలాల మోహనరావు బుధవారం మృతిచెందాడు. అంత్యక్రియలు చేసే ఆర్థిక స్థోమత వారికి లేకపోవటంతో అతని కుటుంబ సభ్యులు సత్యం, శివం, సుందరం సామాజిక సేవా కేంద్రం వారిని సంప్రదించారు. వారి సహకారంతో అధిత్య రెస్టారెండ్ అధినేత వేముల రామకృష్ణ రూ.3,100 నగదును మృతుని కుటుంబ సభ్యులకు ఉచితంగా ఇచ్చారు. కార్యక్రమంలో తన్నీరు శివశంకర్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.